దైవచింతన ప్రతి ఒక్కరూ అలవార్చుకోవాలి

- రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

షాద్‌నగర్, మే 11, (ప్రభాతవార్త) :

ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు దేవ చింతన అలవార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణరాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా వేద పండితులు వీరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... గ్రామాల్లో దేవాలయాలు నిర్మించడం వల్ల ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని, తద్వార యువత చేదు మార్గంలోకి వెళ్లకుండా మంచి మార్గంలో నడుచుకుంటారని ఆయన అన్నారు. మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలోని సర్వేనెంబర్లు 336, 345లలోని కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాలు నిర్మాణం చేపట్టారని అట్టివారిపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని రక్షించాలని ఫిర్యాదులో కోరారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి తుది జాబితాను ఈ నెల 20 వరకు అందజేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు.గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓలు,తహసీల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికై మాట్లాడుతూ...పలు సూచనలు సలహాలు అందజేశారు.లబ్ధిదారుల ఎంపికలో ముందుగా ఇల్లు భూమిలేని అతి నిరుపేద లబ్ధిదారులకు లాభం చేకూరేలా జాబితా తయారు చేయాలన్నారు.కనీసం 20శాతం మంది అతి నిరుపేద లబ్ధిదారుల ఎంపిక చేసిన తర్వాతనే లాటరీ పద్ధతిలో మిగతా వారిని ఎంపిక చేయాలన్నారు.ఎంపిక ప్రక్రియలో స్థానిక శాసన సభ్యులను భాగస్వాములు చేసి వారి సూచనలను పరిగణలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి తుది జాబితాను ఈనెల 20 వరకు అందజేయాలని ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,వికారాబాద్,తాండూరు ఆర్డివోలు విజయ కుమారి,అశోక్ కుమార్‌లతో పాటు సంబంధిత తాండూరు,పరిగి,కొడంగల్ ,మర్పల్లి,ధారూర్,చౌడపూర్ మండలాల తహసీల్దార్లు,పాల్గొన్నారు.

మూగబోయిన ప్రైవేట్ బాజా.!

☛లీకు వీరుని ఎఫెక్ట్ .! ☛ జిల్లాలో బోల్తాపడిన విద్యాశాఖ
☛టెన్త్ రిజల్ట్‌లో ఆగం ఆగం.! ☛ కనిపించని ప్రైవేట్ స్కూల్స్ ఫ్లెక్సీలు, సంబురాలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

టెన్త్ పరీక్ష ఫలితాల్లో వికారాబాద్ జిల్లా లాస్ట్ కావడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, దానికి తోడు లీకులపైనే ఆధారపడిన ప్రభుత్వ. ప్రైవేట్ సంస్థల కారణంగా ఫలితాలు తారుమారయ్యాయి. తాండూరు నం. 1 స్కూల్‌లో విధులు నిర్వహిస్తూ, అక్కడే టెన్త్ పరీక్షల డ్యూటీ వేసుకున్న లీకు వీరుడు బండెప్ప పుణ్యమా అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఫలితాలపై ఎఫెక్ట్ చూపింది. జిల్లాలో దాని ప్రభావం మరింత చూపిందని అనుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డిఈఓ రేణుకాదేవి స్కూళ్లపై ఫోకస్ పెట్టినా ఇలాంటి సంఘటనలు వెలుగు చూడటం వల్ల ఫలితాలు తలకిందులయ్యాయి. తెలంగాణలో నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలబడగా రాష్ట్ర రాజధానికి చేరువుగా ఉన్న వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలవడం గమనార్హం. వాస్తవానికి ఈ లీకుల పర్వం నేటిది కాదు. గత పదేళ్లుగా పరీక్ష పేపర్‌ను లీక్ చేసి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు, తమకు సన్నితంగా ఉండే ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు వీటిని చేరవేసేవారని చాలా కాలంగా ఆరోపణలు వస్తున్నాయి. కాని ఉన్నతాధికారులు ఏనాడు పట్టించుకున్న పాపానా పోలేదు. జిల్లాలో కొంతమంది మండల స్థాయి విద్యాధికారులకు కూడ లీకేజీలలో భాగస్వామ్యం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఆయా సబ్జెక్టుల టీచర్లకు ముందుగానే పేపర్ లీక్ చేసి ఒక వ్యక్తిని నియమించి కోరియర్ ద్వార చేరవేసేవారని సమాచారం. జిరాక్స్ సెంటర్‌లలో కూర్చోని ఆయా ప్రశ్నలకు సమాధానాల చిట్టీలను రూపొందించి సెంటర్లకు తరలించడం ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ పాఠశాలల కన్నా, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లీకేజీలను ప్రోత్సహించినట్లు తెలుస్తుంది. నిన్నటి ఫలితాలను పరిశీలించినట్లయితే ప్రైవేట్ స్కూళ్లలో 'పది' జీపిఏ సాధించిన విద్యార్థుల సంఖ్య వేళ్లపైనే లెక్కపెట్టవచ్చు. గతంలో ఒక్కో స్కూల్ నుంచి ఎక్కువ సంఖ్యలో 10జీపిఏ సాధించిన దాఖలాలు ఉన్నాయి. 9.8, 9.7 జీపిఏ సాధించిన విద్యార్థుల సంఖ్య వందల్లో ఉన్నాయి. కాని ఈ సారి ఆయా విద్యా సంస్థలు కూడా ర్యాంకులు సాధించడంలో బొక్కబోర్లా పడ్డాయి. ఫలితాలు విడుదలైన వెంటనే తమ స్కూళ్ల ముందు బాణసంచా పేల్చడం, విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం విశేషం. ఆయా స్కూళ్లలో సరైనా బోధన శిక్షకులు లేకున్నా, తగిన వసతులు లేకున్నా టెన్త్ ఫలితాలలో మాత్రం అగ్రస్థానంలో నిలబడటం వెనుక అసలు కథ లీకేజీనే అని తేటతెల్లమైంది. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలతో కుమ్మక్కై ఉత్తమ ఫలితాలు రాబట్టడంలో ఇన్నాళ్లు సఫలీకృతులైనారు. లీకు వీరుడు బండెప్ప పుణ్యమా అంటూ ఆ విద్యాసంస్థల డోల్ల తనం బయటపడింది. మంచికో, చెడుకో కాని లీకేజీ వ్యవహారం బయటపడటం వల్ల విద్యాశాఖలో ఉన్న లోపాలన్ని బహిర్గతమైనాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, ఆయా సబ్జెక్టు టీచర్లలో నెలకొన్న నిర్లక్ష్యం బయటపడ్డాయి. ఇప్పుడు వెలుగుచూసిన సంఘటన నేపథ్యంలో రానున్న రోజులలో పరీక్ష విధానాన్ని, ప్రక్రియను కట్టుదిట్టం చేస్తే తెలివైన విద్యార్థుల నైపుణ్యం వెలుగు చూస్తుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లపై మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి బోధన ప్రక్రియను మెరుగు దిద్దాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

-బస్తీ దవఖానాలకు రూ.10 వేల కోట్లు ఖర్చు
- ప్రతి వార్డులో బస్తీ దవఖానా ఏర్పాటు
- మంత్రి మల్లారెడ్డి

కీసర,మే11,ప్రభాతవార్తః

ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు వెంకటేశ్వరనగర్ కాలనీ,15వ వార్డు ఈస్ట్ గాంధీనగర్ ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రజలకు డాక్టర్లు ఆరోగ్యంపై పేదలకు సరైన అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని బస్తీ దవఖానలకు 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం మరింత చేరువలో చేయాలనే దృఢ సంకల్పంతో బస్తీ దవఖానలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో,డివిజన్లలో

నాగారం మున్సిపల్ 12వ వార్డు వెంకటేశ్వరనగర్ కాలనీలో బస్తీ దవఖానను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని ద్వారా ప్రజలు తమ ఇంటికి చేరువలో ఉండే బస్తీ దవఖానలో వైద్యం చేయించుకునేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.నగరంలో పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విదంగా నాలుగు పెద్ద ఆసుపత్రులను కట్టడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం 7300 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.రాబోయే 2024లో దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొంకట్ల చంద్రారెడ్డి,కమీషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండరి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి ,మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి,డిఎంఅండ్‌హెచ్ఓ పుట్ల శ్రీనివాస్,మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కో ఆప్షన్ సభ్యులు షఫీ,కీసర మాజీ ఎంపిపి మాదిరెడ్డి స్వప్నరెడ్డి,ఈస్ గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి కాలనీవాసులు శ్రావణ్,ప్రవీణ్ వెంకటేశ్వరనగర్ కాలనీ అధ్యక్షులు నేదుల యాదిరెడ్డి కాలనీవాసులు సంపత్,సతీష్,రాజు, మహేష్‌యాదవ్, రవికుమార్,గంగాధర్,మహేష్,శ్రీ లక్ష్మీ, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలి

-సైబరాబాద్‌లో ఎస్ఐ పనితీరు మెరుగుకు పోలీస్ హ్యాండ్‌బుక్
-సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచన

సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించినసమీక్ష సమావేశంలోమాట్లాడుతున్న సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర

చేవెళ్ల, మే 11, ప్రభాతవార్త

పెండింగ్‌లో కెసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో మొట్టమొదటి సారిగా ఎస్ఐల పనితీరును మెరుగుపరిచేందుకు పోలీస్ హ్యాండ్‌బుక్‌ను ప్రవేశపెట్టామని సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచించారు. గురువారం సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో సైబరాబాద్‌లోని అన్ని జోన్ల యఐ కేసులు, మహిళపై నేరాలు,పోక్సో కేసులు,ప్రాపర్టీ కేసులు,సైబర్ క్రైం,ఎస్సీ,ఎస్టీ కేసులు, కోర్టు మానిటరింగ్,ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పెండింగ్,ఫంక్షనల్ వర్టికల్స్‌పై సవీక్ష సమాశం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ కేసుల దర్యాప్తుకు ప్రణాళిక బద్దంగా పనిచేయాలన్నారు.ఫోక్స్,మహిళలపై నేరాలకు సంబందిత కేసులలో త్వరితగతిన చార్జి షీట్లు దాఖలు చేయాలన్నారు.నేరారోపణలపై దృష్టి సారించాలన్నారు. కేసుల దర్యాప్తులలో నూతన సాంకేతికతను ఉపయోగించుకుని,కన్విక్షన్ రేటును పెంచడంపై దృష్టి సారించాలన్నారు.సైబరాబాద్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లల్లో ఫంక్షనల్ వర్టికల్స్‌పై దృష్టిసారించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఫంక్షన్ వర్టికల్స్‌లో సైబరాబాద్ పోలీసులు అగ్రస్థానంలో ఉండాలన్నారు.పోలీసు స్టేషన్‌ల పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్ సైబర్ క్రైంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ అడిషనల్ సీపీ అవినాష్ మహంతి,డిసిపి క్రైం కల్మేశ్వర్ సింగేన్వర్, డిసిపిలు,ఎసిపిలు సివిలు తదితరులు పాల్గొన్నారు.

సమావేవంలోపాల్గొన్న సిబ్బంది

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో టెండర్ లేకుండా స్క్రాప్ విక్రయం

- కాంట్రాక్టర్, అధికారులు కుమ్మకయ్యారంటూ కౌన్సిలర్ ఆరోపణ

కూల్చివేసిన గోదాంలు

తాండూరు, మే 11, ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా స్క్రాప్‌విక్రయించడం వివాదంగా మారింది. మార్కెట్ నిర్మాణ విషయంలో అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చి వేసి స్క్రాప్‌ను విక్రయించారంటూ ఆ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ ఆరోపించారు. పట్టణంలోని రైతు బజార్‌లో రూ.7.50కోట్లతో నూతనంగా ఇంటిగ్రెటేడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చేపట్టాల్సి ఉండగా ఆ పనులను మున్సిపాల్టీకి అప్పగించారు. మున్సిపల్ పర్యవేక్షణలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆద్వర్యంలో టెండర్లను పూర్తి చేశారు. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చివేశారు. అయితే, గోదాంలకు సంబంధించి పైకప్పు రేకులను, ఇనుప రాడ్లను, ఇనుప చువ్వలను కాంట్రాక్టరే విక్రయించారు. ఈ విషయంలో వార్డు కౌన్సిలర్ ప్రబాకర్‌గౌడ్ టెండర్ ప్రక్రియ లేకుండానే కూల్చి వేసిన ముడి సామాగ్రిని ఎలా విక్రయిస్తాడంటూ ప్రశ్నించారు. అధికారులు, కాంట్రాక్టర్ ఇద్దరు కుమ్మక్కై వ్యర్థాలను విక్రయించారంటూ ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని కౌన్సిలర్ పేర్కొన్నారు. అయితే, ఈ విషయంలో ఆధికారులు మాత్రం ఆన్‌లైన్ ప్రక్రియ ద్వార కాంట్రాక్టర్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు దక్కించుకున్నారని తెలిపారు. గోదాం నిర్మాణ కూల్చివేతలో విక్రయించిన స్క్రాప్‌ను కాంట్రాక్టర్‌కు చెల్లించే బిల్లులో కోత విధించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.

కూల్చివేసిన గోదాంలు

అకాల వర్షం..అన్నదాతకు తీరని నష్టం

-బొంరాస్‌పేట్ మండలంలో భారీ వర్షం

అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిసిన ధాన్యం దగ్గర ఇబ్బంది పడుతున్న రైతు

బొంరాస్‌పేట్,మే 11ప్రభాతవార్త

బొంరాస్‌పేట్ మండలంలో కురిసిన అకాల వర్షం అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చింది.గురువారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురువడంతో ధాన్యం కోతలకు ఇబ్బంది ఏర్పడింది.అంతేగాక ఎండకు అరబెట్టిన ధాన్యం నీటిపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.ఒక్కసారిగా భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి రైతుల పంటలు నేలకొరిగాయి.మండలంలోని నాందార్‌పూర్, ఎరుపుమళ్ళ, చౌదర్‌పల్లి, బాలపల్లితండాలో కురిసిన అకాల వర్షానికి పలువురు రైతుల వరిపంటలు దెబ్బతినడంతో పాటు ఎండకు అరబెట్టిన వరి ధాన్యం నీటిపాలైంది.అంతేగాక మండల పరిధిలోని ఎరుపుమల్ల గ్రామంలో ఈదురుగాలులకు రేకుల షెడ్డులు ఎగిరిపోవడంతో పాటు ఇంటికి రక్షణగా నిర్మించిన కాంపౌండ్ ప్రహరిగోడ నేలమట్టమైంది.అదే సమయంలో ఎవ్వరు అక్కడ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు.ఇదిలాంఉండగా అకాల వర్షానికి నష్టం వాటిల్లిన వరిపంటను రెవెన్యూ,వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం నుంచి తమకు ఆర్థిక సహాయం అందించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

అనంతగిరిలో ఉగ్ర కలకలం ఊహాజనితమే : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:

అనంతగిరిలో ఉగ్ర కలకలం ఊహాజనితమేనని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి కోట్టిపారేశారు. పలు పత్రికల్లో, మీడియాల్లో అనంతగిరిలో ఉగ్ర కలకలం అనే కథనాలు రావడంతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ప్రభాతవార్తతో ముచ్చటించారు. ఈ విషయమై పలు విషయాలను వెల్లడించారు. ఉగ్రవాద సంస్థ ఐసీస్ కు అనుబంధంగా పనిచేస్తున్న హెచియూటీ లోన్ వూల్స్ ఆటాక్ కు వ్యూహ రచన చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. నగరంలోని పోలీసులకు పట్టుబడిన యాసీర్ సలీం నేతృ త్వంలోని బృందాలు ఎవరికి వారుగా ఒంటరిగా దాడులు చేసి కలకలం రేపడం, అవసరమైనప్పుడు జనసమ్మర్ద ప్రాంతాల్లో విరుచుకు పడే విధంగా శిక్షణ అనంతగిరిలో పొందినట్లు నిఘా వర్గాల విచారణలో వెల్లడైందని పలు పత్రికల్లో రావడం తప్పిస్తే, అధికారికంగా తమకు ఎలాంటి సమాచారం లేదని ఎస్పీ తెలిపారు. స్థానికులు మాత్రం అనంతగిరి అడవుల్లో ఉగ్రవాదులు జాడ అగుపిస్తుందని, అనంతగిరి అడవుల్లో ఉగ్ర ముఠాలు క్యాంప్ వేసి శిక్షణ పొంది అనంతగిరి పరిసర ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారంటూ వాపోతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వారాంతంలో పెద్దఎత్తున పర్యాటకులు వస్తుంటారని, పర్యాటకుల ముసుగులో ఉగ్రవాదులు అనంతగిరి పరిసరాల్లో సంచరించి ఉండోచ్చని పలువురు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడేళ్ల కిందట అనంతగిరి అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న కెరెల్లి, అంతారం పరిసర గ్రామాల్లో రియల్ ఏస్టేట్ వ్యాపారులుగా అక్కడి ప్రజలతో పరిచయం చేసుకుని, ఉగ్రవాదుల కార్యాకలాపాల ఎ విస్తరించుకునే ప్రయత్నం చేసినట్లు అప్పట్లో కూడా ఊహాగానాలు వచ్చాయి. ప్రస్తుతం పలు మీడియాల్లో కథనాలు రావడంతో అనంతగిరి మట్టూర ప్రజలు కాస్తా భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, అనంతగిరి అటవీ పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘాను పెంచేందుకు కృషి చేస్తామని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

ఊహాజ నితంగా వార్తలు రాసేవారు ఉగ్రవాదులు ఎక్కడ శిక్షణ పొందారో తెలిపితే బాగుండేదని, ప్రజలను భయ బ్రాంత్రులకు గురి చేసేవిధంగా కథనాలు రాయడం సరికాదని ఎస్పీ కోటిరెడ్డి అభిప్రాయప డ్డారు. ఏదిఏమైన వీఐపీల భద్రత పెంచడంతో పాటు, అనంతగిరి పరిసర ప్రాంతాల్లో పోలీసుల నిఘా పెంచుతామని ఆయన స్పష్టం చేశారు.

ఉప్పరిగూడ అండర్ పాస్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

-టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

ఉప్పరిగూడ అండర్‌పాస్ వెంటనే నిర్మించాలని దీక్ష చేపట్టిన గ్రామస్తులకు మద్దతు తెలుపుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, మే 11, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద ఉప్పరిగూడ వెళ్ళేందుకు అండర్ పాస్ పనులు వెంటనే చేపట్టాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు.ఉప్పరిగూడ గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణం కోసం దీక్ష చేపట్టిని గ్రామస్తులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు కోట్లతో ఉప్పరిగూడ అండర్ పాస్ నిర్మాణం త్వరలో చేపడుతామని చెప్పిన ఎమ్మెల్యే మాటని లుపుకొని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు.శాంతియుతంగ నిరసన తెలుపుతున్న గ్రామస్తులను అధికార బలంతో పోలీసులను పంపి చెదరగొట్టే ప్రయత్నం మంచిది కాదని అన్నారు.కార్యక్రమంలో యాచారం మాజి ఎంపిపి రాచర్లవెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు మాంఖాల దాసు,బోసుపల్లి వీరేష్,గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డి,ధర్మారెడ్డి,వెంకటేష్ తదితరులున్నారు.

లక్ష్మాపూర్ శ్రీహనుమాన్ దేవాలయంలో ప్రారంభమైన ప్రతిష్ఠ పూజలు

-మహా గణపతి విగ్రహా పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త

లక్ష్మాపూర్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు ఆరంభమైనాయి. ఈ ఆలయంలో మహా గణపతి విగ్రహా పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టాపన సందర్భంగ ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ పూజలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో మహాగణపతి పునప్రతిష్ట సందర్భంగ, ధ్వజస్థంభం ప్రతిష్టల సందర్భంగ యజ్ఞహోమం నిర్వహించారు. శుక్రవారం రెండవ రోజున ప్రతిష్టలు జరుగుతున్నందున భారీ సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. హనుమాన్ దేవాలయంలో వైదిక నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గణపతి పూజలతో పూజలు ప్రారంభించారు. గణపతి పూజ, పుణ్యాహ వచనం, మంటపారాధాన, హోమం, జలాదివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, తీర్థ ప్రసాదవితరణ కార్యక్రమాలు ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ హోమంలో క్యాతం మధుకృష్ణ-కవిత దంపతులు, మరి కొందరు కూర్చున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమాది క్రతువులు జరిగాయి. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హరికమురళీగౌడ్,

లక్ష్మాపూర్‌లో శ్రీహనుమాన్ దేవాలయంలో మహా గణపతి విగ్రహా పునప్రతిష్ట,ధ్వజస్థంభ ప్రతిష్టల సందర్భంగ జరిగిన పూజల దృశ్యం

ఎంపిడిఓ వత్సలదేవి, సర్పంచులు సింగం అంజనేయులు, జామ్ రవి, ఉపసర్పంచు వైద్యనాథ్, ఎంపిటిసి సభ్యులు పి.నాగరాజు, దాత రాజిగళ్ల నవీన్ కుమార్, హనుమాన్ ఆలయ ఇన్‌చార్జి సింగం పవన్‌కుమార్, వార్డుసభ్యులు సురేశ్, శివాలయం కమిటీ చైర్మన్ వీరేశంగుప్తా, నాయకులు బండి జగన్నాదం, మంద స్వామి, మేర శ్రీశైలం, కీసరి నర్సింలు, చిత్తయ్యగౌడ్, గౌటె శ్రీనివాస్, తోట ప్రవీణ్, లగిశెట్టి అరుణ్, దప్పు రతన్, ఆలయ పూజారి తమ్మలి రమేశ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, మే 11 (ప్రభాతవార్త): రైతుల ఆర్థికాభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, పాములపర్తి, ఎర్రవల్లి, శివారువెంకటాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, మంజులనర్సింలు, లక్ష్మీరాములుగౌడ్‌తో కలిసి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్ రైతులు పండించిన పంట కొనుగోలులో రైతులకు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలుచేస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందని తెలిపారు. చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర అందజేసి కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడ వద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి నరేందర్, ఆర్ఐ నర్సింలు, ఏఓ నాగేందర్‌రెడ్డి, ఏఈఓ రజిని కాంత్,ఐకెపి ఏపిఎం ఆనంద్, సిసి కవిత, నాయకులు సుదర్శన్, తుమ్మల కనకయ్య పాల్గొన్నారు.

అంగడికిష్టాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

పేదింటి ఆడబిడ్డకు పుస్తెలు, మెట్టెల పంపిణీ

మర్కుక్, మే 11 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన సోమ మంగ, పాండు దంపతుల కూతురు లిఖిత వివాహానికి గురువారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పుస్తెమెట్టెలు, ఆర్థిక సహాయాలు అందజేస్తున్న ఎంపిపి పాండుగౌడ్‌కు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం తరపున సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సిలివేరు శ్రీనివాస్‌గౌడ్, దుర్గాప్రసాద్, సుధాకర్, శ్రీనివాస్, నరేష్, మల్లేష్, బాల్‌నర్సు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నకోడూరు, మే 11 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. గురువారం చిన్నకోడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాలలో ధాన్యం అమ్ముకోవాలన్నారు.

రసాయనిక ఎరువులు వినియోగించొద్దు

రైతులు రసాయనికఎరువులు వినియోగించొద్దని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. చిన్నకోడూరులో గురువారం జిలుగా, జనుము, పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల పంట దిగుబడి తకు ్కవగా వస్తుందన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు రైతులు నాటుకొని వరినాట్లు వేసేటప్పుడు దున్నుకుంటే పంట మంచి దిగుబడి వస్తుందన్నారు.భూములను సారవంతంగా చేయాలన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు కామని ఉమేష్‌చంద్రం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, ఎంపి టిసి పానుగంటి శారదరమేష్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, కామని శ్రీనివాస్, పిన్నింటి అబ్బిరెడ్డి, ఏవో మోహన్, సీపీ శ్రీనివాస్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

జానయ్యకు దళితరత్న అవార్డు

దళిత రత్న అవార్డు అందకుంటున్న దృశ్యం

దుబ్బాక, మే 11, ప్రభాతవార్త : దుబ్బాక మున్సిపాలిటీ దుంపలపల్లి వార్డుకు చెందిన బిట్ల జానయ్యకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డు ప్రకటించిందని మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం దుబ్బాకలోని ఎంపి క్యాంపు కార్యాలయంవద్ద బిట్ల జానయ్యకు దళితరత్న అవార్డును ఎంపి అందజేశారు. అంతకుముందు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూమిరెడ్డి, కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, ఎంపిటిసి మాధవి, ఎఎంసి వైస్‌చైర్మన్ సి.హెచ్. పద్మయ్య, బిఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్‌గౌడ్, చింత కృష్ణ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మెరిసిన ఎర్రవల్లి ఆణిముత్యం



విద్యార్థిని మానసను సన్మానిస్తున్న సర్పంచ్ భాగ్యబిక్షపతి

మర్కుక్, మే 11 (ప్రభాతవార్త): పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కాగా ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎర్రవల్లి గ్రామానికి చెందిన చింతకాయల కనకయ్య కూతురు మానస 9.8 జిపిఏ మార్కులు సాధించింది. జగదేవ్‌పూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్‌గా నిలిచిన సందర్భంగా ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యబిక్షపతి ఆధ్వర్యంలో మానసను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, నాయకులు కిష్టారెడ్డి, వార్డు సభ్యులు శేఖర్, శ్రీశైలం, రాంమోహన్‌రెడ్డి, వెంకటేష్, మహేందర్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి దేశ సేవ చేస్తాం : విద్యార్థుల మనోగతం

కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులు

కొండపాక, మే 11, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కుకునూరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థినిలు పదవ తరగతిలో 10 జిపిఏ సాధించారు. లకుడారం గ్రామానికి చెందిన కానుగుల నర్సింలు కూతురు అంజన, మాత్‌పల్లికి చెందిన చిలివేరు వెంకటేశం కూతురు అఖిల ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు 10 జిపిఏ సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కె.అంజన మాట్లాడుతూ ఇంటర్‌మీడియాట్‌లో సైన్స్‌సబ్జెక్ తీసుకొని డాక్టర్ అయి పెదలకు సేవ చేయాలని ఉందన్నారు. అదే విధంగా మాత్‌పల్లి గ్రామానికి చెందిన సిహెచ్ అఖిల మాట్లాడుతూ ట్రిపుల్ ఐటిలో చేరి ఇంజనీరింగ్ చదివి దేశానికి సేవ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి, తిమ్మారెడ్డిపల్లి ఎంపిటిసి దేవి రవీందర్, మాత్‌పల్లి సర్పంచ్ బచ్చల మహిపాల్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భాలకిషన్ విద్యార్థులను అభినందించారు.

46వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

రిలే నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

రామాయంపేట, మే 11, ప్రభాతవార్త : రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 46వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ రామాయంపేట ప్రజల అభీష్టం మేరకు రామాయంపేటను డివిజన్‌గా ప్రకటించి తదనంతరం అభివృద్ధి కార్యక్రమాలను అనగా డిగ్రీ కళాశాల, అంతర్గత రహదారులను, బస్ డిపోను, తదితర అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ విషయమై మైనంపల్లిని కలిసిన జేఏసీ నాయకులు

రామాయంపేట, మే 11, ప్రభాతవార్త : రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై గురువారం జేఏసీ నాయకులు హైదరాబాద్‌లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంఎస్ఎస్‌వో చైర్మెన్ మైనంపల్లి రోహిత్‌ను కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయం తెలిపారు. అందుకు వారు వెంటనే స్పందించి తప్పకుండా రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతామని దృఢమైన నమ్మకంతో మాకు మాట ఇవ్వడం జరిగిందని జేఏసీ నాయకులు తెలిపారు.

విద్యార్థులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిదులు, నాయకులు

'10'లో ప్రతిభచాటిన విద్యార్థులకు సన్మానం

వెల్దుర్తి, మే 11 ప్రభాతవార్త: ఉమ్మడి వెల్దుర్తి మండల స్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను గురువారం సన్మాన కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్,ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, తహశీల్దార్ నాగవర్ధన్, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో ప్రథమ స్థానాన్ని వైవసం చేసుకున్న శివసాయి, ద్వితీయస్థానంలో నిలిచిన ఆనంద్, తృతీయస్థానంలో నిలిచిన రాజరాజేశ్వరిలను ఘనంగా సన్మానించారు. గ్రామం, పాఠశాలకే కాకుండా తల్లిదండ్రులకు మంచి పేరె తెచ్చారని, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వించదగ్గ విషయమని వారు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం, ఉపాధ్యాయులు యాదయ్య, నవీన్, సాయిరాం, పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్‌లను సైతం సన్మానించారు.

క్రీడోత్సవాలను జయప్రదం చేయాలి : ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీవరకు మండలస్థాయిలో నిర్వహించే క్రీడోత్స వాలను జయప్రదం చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడాపోటీలకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో కోకో, పరుగు, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో పాటు ప్రథమ స్థాయిలో నిలిచిన వారికి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉటుందన్నారు. ఈ నెల 13వ తేదీ శనివారం సాయంత్రం వరకు క్రీడోత్స వాలలో పాల్గొనేవారు తమ పేర్లను స్థానిక ఎమ్మార్సీలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, పీడీ నాగరాజు, పీఈటీలు నర్సింలు, హరిత, ప్రధానోపాధ్యాయులు చామచంద్ర చారి పాల్గొన్నారు.

15 నుంచి క్రీడా పోటీలు : ఎంపిడివో

మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్

అల్లాదుర్గం, మే 11 ప్రభాతవార్త: సిఎం కేసీఆర్ కప్ క్రీడల దరఖాస్తుల విషయమై గురువారం అల్లాదుర్గంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఇంచార్జి ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈనెల 15,16,17వ తేదీల్లో అల్లాదుర్గం క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారిని మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికచేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆధార్‌కార్డుతో 14వతేదీలోగా మండల విద్యాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కాశీనాథ్, మండల పంచాయితీ అధికారి సయ్యద్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, పీఈటీలు స్వరూపరాణి, సత్యనారాయణగౌడ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంజియాదవ్, ఎంపీటీసీ దశరథ్, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

పుస్తె మెట్టెల వితరణ

చిన్నశంకరంపేట, మే 11, ప్రభాతవార్త: మండల పరిధి అంబాజీపేట గ్రామానికి చెందిన సాయమ్మ, శ్రీనుల కూతురు ప్రియాంక వివాహం గురువారం నిర్వహించగా మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పుస్తె మెట్టెలనుపంపగా స్వచ్ఛంధసంస్థ సభ్యులు లక్ష్మణ్, సురేందర్ వారికి అందించారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, మే 11, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన సాయవ్వ,శ్రీనివాస్ కుమార్తె ప్రియాంక వివాహానికి పీసీసీ సభ్యులు మ్యాడం బాలకిష్ణ ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ నాయకులు గురువారం కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యంగౌడ్,మల్లేష్,రమేష్, నర్సింలు, శ్రీనివాస్, నవీన్ తదితరులున్నారు.

ప్రమాదశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగారెడ్డిపేట చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డిపేట గ్రామానికి చెందిన లోక సాయిబాబా (33) గ్రామ శివారులో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లగా ప్రమాదశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారని వివరించారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త: సంగారెడ్డిలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో గురువారం పలువురు బీజేపీ నాయకులు, నిరుద్యోగులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు మండలం నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తూ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి నియంతృత్వ కేసీఆర్ పాలనను పారద్రోలేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల బీజేపీ నాయకులు కాశీరాం, దమ్ము సాయిలు, శ్రీనివాస్, రాజు పటేల్, సుధాకర్, అంజయ్య, రవి తదితరులు తరలి వెళ్లారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో...

నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

మెదక్ అర్బన్, మే11 ప్రభాతవార్త: సంగారెడ్డిలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నాయకులు, నిరుద్యోగులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు అధిక సంఖ్యలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తూ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి నియంతృత్వ కేసీఆర్ పాలనను పారద్రోలేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. తరలి వెళ్లిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, అధ్యక్షులు నాయిని ప్రసాద్, రంజిత్‌రెడ్డి, ప్రభాకర్, సంతోష్‌చారి తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రారంభమైన మాణిక్‌ప్రభు జాతర ఉత్సవాలు

బోనాల ఊరేగింపు దృశ్యం

పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త: మండలపరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం నుండి మాణిక్ ప్రభు జాతర ఉత్సవాలు అంగరంగ వైభంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గురువారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం బోనాల ఊరేగింపు కార్యక్రమం భక్తులు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన బండ్ల ఊరేగింపు, 13వ తేదీన కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచి కవితా రమేష్, గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గత 31 సంవత్సరాలుగా మక్త లక్ష్మాపూర్‌లో ఈ జాతర ఉత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహిస్తున్నారు. మాణిక్ ప్రభు జారత ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, మే11 ప్రభాతవార్త: ఆరుగురు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి గురువారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండలపరిధలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన ఎల్లమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె భవాని, పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బోల జ్యోతి, రాములు దంపతుల కుమార్తె దివ్య, వరిగుంతం గ్రామానికి చెందిన బానోత్ శాంతి, గోవర్ధన్ దంపతుల కుమార్తె కవిత, నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన కొప్పల మరియమ్మ, నర్సింలు దంపతుల కుమార్తె మమత, కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నిర్మల, రాజు దంపతుల కుమార్తె నిఖిత, ఎనగండ్ల గ్రామానికి చెందిన మన్నె రుక్మమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె నవనీతల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలను ఆర్థిక సహాయం అందజేసిన మహేష్‌గుప్త

శివ్వంపేట, మే 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన గుమ్మల పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్‌గుప్త వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన చాకలి రాములు పరామర్శించి రూ. 5 వేల అందజేశారు.

పేద వధువు వివాహానికి రూ. 10 వేలు సహాయం..

శివ్వంపేటకు గొండ స్వామి కూతురు వివాహానికి గాను జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త గురువారం రూ. 10 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పలువురికి కుట్టు మిషన్లు కూడా గురువారం ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనవాస్‌గౌడ్, బోళ్ల భారతి భిక్షపతి, ఉప సర్పంచులు ఆర్. పద్మ వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాంచద్రంగౌడ్, నాయకులు లక్ష్మీనర్సయ్య, ముద్దగల్ల రాజు, భాస్కర్ నాయక్, ఖదీర్, దావూద్, వంజరి కొండల్, గౌరీశంకర్, దొడ్ల అశోక్, షేక్ అలీ, పంబాల సంతోష్, త్రినేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న చాడ వెంకటరెడ్డి

అక్కన్నపేట మండలంలో పర్యటించిన చాడ

అక్కన్నపేట, మే 11, ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కారానికి తమ వంతుగా ఎంతటి త్యాగానికైనా సిద్ధమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన కట్కూర్, చాపగానితండాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జాగేరు సత్యనారాయణ, కొయ్యడ సృజన్‌కుమార్, ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల పరుశరాములు పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా కలుసుకుని గిరిజనుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ రైతాంగం పంటలను పరిశీలించి మౌలిక సదపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తదడాల్లో తాగునీటి సమస్య,రహదారులు,ఇంటి నివేశనాస్థలాలు,ఇంటి నిర్మాణాల కోసం సిపిఐ పక్షాన పోరు చేసి సాధిస్తుందని ధీమాను కల్పించారు.

పేదలకు వరం కంటివెలుగు శిబిరాలు : ఎంపిపి

చిన్నకోడూరు, మే 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని చెలుకపల్లిలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్ జీవితబాబుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరం ఉన్నవారికి ఉచితం అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అపర్ణ కార్తీక్‌రెడ్డి, ఎంపిడిఓ ఎంపివో, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైసమ్మవాగు తండాలో కంటివెలుగు

అక్కన్నపేట, మే 11, ప్రభాతవార్త: అక్కన్నపేట మండలం మైసమ్మవాగు తండలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగశ్రీనివాస్ ప్రారంభించి శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అక్కన్నపేట అధ్యక్షుడు, ఎంపిటిసి సభ్యులు పెసరు సాంబరాజు, ఎంపివో కవికుమార్, ఇంచార్జి సెక్రటరీ లక్ష్మికాంతారావు, వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

మల్‌చెరువుతండా సర్పంచ్‌ను పరామర్శించిన సాంబరాజు ..

మండలంలోని మల్‌చెరువుతండ గ్రామ సర్పంచ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంగనర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతడిని బిఆర్ఎస్ అధ్యక్షులు పెసరు సాంబరాజు పరామర్శించారు. మల్లంపల్లి సర ్పంచ్ మార్క తిరుపతి పరామర్శించిన వారిలో ఉన్నారు.

హిందూ ధర్మానికి సిఎం కెసిఆర్ పెద్దపీట : ఎంపి

దుబ్బాక, మే 11, ప్రభాతవార్త : హిందూ ధర ్మానికి సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆయన మహా చండీ హోమం నిర్వహించారు. అనంతరం 630 మంది హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష ప్రసాదం, పండ్లు, తాంబులం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సిఎం కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. యాదాద్రి దేవాలయం పునర్‌నిర్మాణమే ప్రత్యక్ష సాక్షమన్నారు. త్వరలో కొండగట్టు అంజన్న ఆలయాన్ని దేశంలోనే అద్భుత దేవాలయంగా తీర్చిదిద్దేందుకు సిఎం సంకల్పించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పీటిసి కడతాల రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి మాధవిరెడ్డి, కౌన్సిలర్లు అస యాదగిరి,

కస్తూర్భ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలన

-జూన్ లోపల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి : జడ్పీటిసి

పాఠశాలను పరిశీలిస్తుననజడ్పీటిసి దశరథ్ నాయక్

కడ్తాల్, మే 11 ప్రభాతవార్త :

కడ్తాల్ పట్టణ సమీపంలో కస్తూర్భా పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అద్దె భవనంలో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2023,24 విద్యా సంవత్సరానికి గాను ఈ భవనాన్ని జూన్ లోపల పూర్తిచేసి అందించాలని సంబంధిత కాంట్రాక్టర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఆ సమస్యలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ప్రియ రమేష్, డైరెక్టర్ సేవ్యనాయక్, లాయక్ అలీ, కస్తూర్భా స్కూల్ ప్రిన్సిపల్ అనిత, ఉపసర్పంచ్ పాండు శారద, వార్డు సభ్యులు లక్ష్మణ్, శ్రీను, భిక్షపతి, రామచంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు భూమయ్య, నాయకులు చందర్, శ్రీను, శంకర్,లక్ష్మణ్, కృష్ణ, శ్రీను, రాజా, రాజు, నరేష్, దేవుల తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాయి సన్నిధిలో అన్నదానం

శంషాబాద్ మే11,ప్రభాతవార్త :

అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని శ్రీ ధర్మగిరి ఆలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత పేర్కొన్నారు.శ్రీ ధర్మ సాయి మందిరంలో గురువారం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు భోజన వితరణ కోసం ఏర్పాటు చేసిన భోజనశాల భక్తులతో కిటకిటలాడింది.హారతి పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధరణి మాత మాట్లాడుతూ...ఆకలితో ఉన్నవారికి అన్నప్రసాదాన్ని అందజేసే అదృష్టం అందరికి కలగదని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు చేయూతను అందించాలని సూచించారు.ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు శివసాయి దత్తు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి మే11,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తండా గ్రామపంచాయతీ తలగుట తండాకు చెందిన గోపాల్ నాయక్ వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను అందజేశారు.నివాళులర్పించిన వారిలో సర్పంచ్ బుజ్జి కృష్ణ నాయక్,పాతకోట తాండ సర్పంచ్ జీర్య నాయక్,బిఆర్ఎస్ నాయకులు మేగ్య నాయక్,గోపాల్ నాయక్,హరి నాయక్,లక్ష్మణ్,ఉన్నారు.

వివాహ కానుక అందజేసిన ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

వివాహ కానుకను అందజేస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

యాచారం, మే 11 ప్రభాతవార్త

మండలానికి చెందిన ససావత్ సాలి భీమా దంపతుల కుమార్తె రాణి వివాహం నేడు పొన్నగంటి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సందర్భంగా వారు ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్‌కు ఆహ్వానం అందజేయగా గురువారం ఎంపిటిసి దంపతులు రాణి వివాహం సందర్భంగా 100 కెజిల బియ్యం, పట్టు చీరెను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పఠాన్ అఖిల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చౌదర్‌పల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో మల్‌రెడ్డి రంగారెడ్డి

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, మే 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళేశ్వరస్వామి, గణపతి, నంది, ధ్వజస్తంభ, నవగ్రహ, పరివార దేవతల త్రయుహిని దీక్షా ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం టిపిసిసి టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృతి చెందిన కూలీ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి: అంజయ్య

యాచారం, మే 11 ప్రభాతవార్త : ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉపాధి హామీ కూలీ వడదెబ్బతో మృతి చెందిందని, మృతి చెందిన తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన మాదారమ్మ కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వేసవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో మాదారమ్మ వడదెబ్బకు గురైంది. ఇంటికి వచ్చిన తరువాత మంచినీరు తాగిన వెంటనే స్పృహ తప్పి పడిపోయిందని, గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా వడదెబ్బతో మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే మాదారమ్మ మృతి చెందిందని, ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీళ్లు, నీడ అందుబాటులో ఉంచాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యకాస ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే రాష్ట్రంలో ఇప్పటికే అనేక మంది కూలీలు వడదెబ్బతో మృతి చెందారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కూలీల పట్ల నిర్లక్ష్య ధోరణిని విడనాడి పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు కోవాలని, మృతి చెందిన మాదారమ్మ కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బస్తీ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు: మంత్రి

ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య అందిస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డు పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో గురువారం ఆయన బస్తీ దవాఖానాను ప్రారంభించారు. పాత గ్రామపంచాయతీ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాను మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌లతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకొని వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. మంత్రితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి వందల కోట్ల రుపాయలు కేటాయిస్తుందన్నారు. బస్తీదావాఖానాలో 200 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, 145 రకాల మందులు పంపిణీ చేస్తారని, ఎంబిబిఎస్ వైద్యులు అందుబాటులో ఉంటారని, గర్భిణీలకు 9 నెలల పాటు క్యాల్షియం, ఐరన్, మందులు ఇస్తారని, చిన్నపిల్లలకు పోలియో, టీటీ, డీపీటీ టీకాలు వేస్తారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో మున్సిపల్ పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లో మున్సిపల్ 1, 2, 3 వార్డులకు సంబంధించి ఇక్కడి బస్తీ దవాఖానాలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.వేమ నరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి,

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ రమాదేవి తదితరులు

కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్ముడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, చిలూ గిరి హేమలత, కో ఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎస్‌కె.శౌకత్‌మియా, పల్లె అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి చిలూ గిరి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు కనసాల పెర్సీబాయి, కె.రాజేశ్, పి.స్టీవెన్, మాజీ ఉపసర్పంచ్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి మే11,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని గుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా గురువారం గణపతి అభిషేకం,ప్రదోష పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మంజుల దంపతుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు.ఈ ఉత్సవాలకు సమీప ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు.నాయకులు,ప్రముఖులను దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో శాలువాతో ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య,రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పద్మ నరసింహా,ఎంపిటిసి హేమరాజు,ఉప సర్పంచ్ పద్మ అనిల్,డైరెక్టర్లు శేఖర్ యాదవ్,దేవుల నాయక్, యాదయ్య,వైద్యులు అఖిల్,అనిల్,మేఘన, శారద,కిరణ్, మనీష్,నవీన్, రాజ్యల క్ష్మీ,సర్పంచ్‌లు గోపాల్ నాయక్,రమేష్ యాదవ్,లక్ష్మణ్ నాయక్,రఘుపతి, ఎంపిటిసిలు రమేష్,రఘు నాయక్,మాజీ ఎంపిటిసి రఘురాములు,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,అంజయ్య గుపానత,డేవిడ్,నాయకులు విటల్ ,ఈశ్వర్,విజయ్,సంపత్,తదితరులు ఉన్నారు.

ఖజానాకు గండికొడుతున్న విదేశీ మద్యం

-అక్రమ మార్గాల ద్వారా నగరానికి తరలింపు
-నకిలీ విదేశీ మద్యంతో కోట్లకు పడగలెత్తుతున్న వ్యాపారులు
-ముమ్మర తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు

హైదారబాద్, మే 11,ప్రభాతవార్త:

మహానగరంలో ఇటీవల విదేశీ మద్యం చాపకింద నీరులా నగరమంతా విస్తరిస్తోంది. ఎక్కడ కావాలంటే అక్కడ వివిధ దేశాలకు చెందిన మద్యం సీసాలు దొరుకుతున్నా న్నాయి. అధికారులు ఎంత నిఘాపెట్టినా నగరంలోని చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యం అమ్మకాలు కట్టడి కాలేదనే అరోపణలు వినిపిస్తున్నాయి దీంతో రాష్ట్ర ఖజానా అధాయానికి భారీ స్థాయిలో గండి పడుతుంది.అయితే కొన్నేళ్లుగా ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో విదేశీ మద్యం అమ్మకాలు సాగలేదని నూతన సంవత్సర వేడుకల్లో అధికశాతం విదేశీ మద్యం అమ్ముడుపోయిందని తెలుపుతున్నారు. విదేశీ మద్యం అమ్మకాలు జోరుగా సాగడంపై ఆబ్కారీ అధికారులు విస్తురుపోతున్నారు. దీనిని నిలువరించేందుకు కొన్ని రోజులుగా ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడెక్కడ విదేశీ మద్యం ఎవరి ద్వారా వస్తుందో ఆరా తీస్తున్నారు. దీనివెనుక ఎవరైనా ప్రముఖులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగిస్తున్నారు. ఈనేపథ్యంలో శంషాబాద్‌లో ముఠాను పట్టుకున్నారు. అలాగే విదేశీ మద్యం తాగేందుకు మందుబాబులు ఆసక్తి చూపడంతో కొందరు దీని పేరుచెప్పి స్వదేశీ మద్యంను అమ్మేస్తున్నారు. విదేశీ మద్యం ఖాళీ సీసాలను సేకరించి అందులో స్థానికంగా దొరికే మద్యాన్ని నింపుతున్నారు. విదేశీ పేరుతో అధికధరలకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో సీసా రూ.500 నుండి 1000 వరకు అదనంగా లబ్ధిపొందుతున్నారు.

వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన విదేశీ మద్యం..

తాజాగా అక్రమ మార్గాల్లో విదేశీ మద్యాన్ని తీసుకుస్తున్న 39మందిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.12లక్షల విలువ చేసే 324 బాటిళ్ల విదేవీ మద్యాన్ని సీజ్ చేశారు. ఒక రాష్ట్రంలోని డ్యూటీఫ్రీ మద్యాన్ని మరో రాష్ట్రానికి తరలించడం నేరమని గోవా ,ఢిల్లీ హరియాణా నుంచి సుంకం చెల్లించని లిక్కర్‌ను తరలిస్తున్నట్లు సమాచారం అందుకుని ఈనెల 7,8 తేదీల్లో శంషాబాద్ విమానాశ్రయంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ,రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్, శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ బృందాలు నిఘా పెట్టాయి. ఈనేఎథ్యంలో గోవా నుంచి వచ్చిన 39మంది బ్యాగేజీలో 324 బాటిళ్లను గుర్తించారు. ఈమధ్యం విలువ రూ.12లక్షల వరకు ఉంటుందన్నారు. ఒక వ్యక్తికి ఇతర రాష్ట్రాల నుంచి ఆరుఫుల్ బాటిళ్లను తెచ్చుకునే అనుమతి ఉంటుందనే తప్పుడు ప్రచారంతో ఇలా విదేశీ మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

-గత డిసెంబర్ నెలలో విదేశీ మద్యం తరలిస్తున్న వ్యక్తులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 8లక్షల విలువైన విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. న్యూఇయర్ కోసం చెన్నై నుండి నగరానికి తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అదేవిధంగా గత అక్టోబర్ నెలలో జరిపిన దాడుల్లో బెంగళూర్ నుండి హైదరాబాద్‌కు విదేశీ మద్యం తీసుకొస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌ను కూకట్‌పల్లిలో అరెస్ట్ చేశారు. బస్సును సీజ్ చేసి బస్సులో ఉన్న 31 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు

కేవలం ఇవేగాక చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యంతో పట్టుబడుతున్న దాఖలాలు చాలా ఉన్నాయి. అయితే ఈమద్యం ఎక్కడి నుండి వస్తుంది,ఏఏ మార్గాల ద్వారా నగరంలోకి ప్రవేశిస్తుంది,ఎవరైనా బడాబాబులు హస్తం ఉందా అన్న కోణంలో పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది. లేనిపక్షంలో ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండిపడే అవకాశం ఉంది.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ: మంత్రి

ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త: బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్కాకు చెందిన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త వర్త్య కృష్ణనాయక్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈమేరకు కార్యకర్తకు పార్టీ భీమా ఉండటంతో పరిహారం కోసం ధరఖాస్తు చేసుకోగా బీఆర్ఎస్‌పార్టీ నుంచి రూ.2 లక్షలు మంజూరు అయ్యాయి. గురువారం బోయిన్‌పల్లిలోని మంత్రి మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో మృతిచెందిన కృష్ణనాయక్ భార్య వర్త్య మంజులకు రూ.2 లక్షల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, ఘణాపూర్ వార్డుసభ్యులు వర్త్య పవన్‌నాయక్, సహకార సంఘం డైరక్టర్ మహేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

..సమస్యలపై మంత్రి వినతిపత్రం..

ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్కాలో విద్యుత్ సమస్యను పరిష్కారం చేయాలని, గిరిజనులకు మిని ఫంక్షన్‌హాలు మంజూరు చేయాలని, ఘణాపూర్ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మంత్రికి వార్డుసభ్యులు-మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్‌టీసెల్ అధ్యక్షులు వర్త్య పవన్‌నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

వైభవంగా ప్రారంభమైన జాతీయ నృత్యోత్సవ్

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక విద్యాసేవా సంస్థ సృజన కల్చరల్ అండ్ లిటరరీ సంస్థ అధినేత్రి అంజనాచౌదరి ఆధ్వర్యంలో ఎన్ఎండిసి సౌజన్యంతో జాతీయ నృత్యోత్సవ్ కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. పన్నెండు రాష్ట్రాల్లో ఈ ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఛత్తీజ్‌గడ్‌లోని బాచెల్లి బైల క్లబ్‌లో జరిగాయి. రమ్య కూచిపూడి నాట్యంతో ప్రారంభమైన ఈ ప్రదర్శన టెక్రం వర్మ జానపదం, రిత్విక్ వెంకట్ అర్ధనారీశ్వరం, అచ్యుత, మానస కథక్ నృత్యం, వినోద్, ఆనంద్ పెరిణి నృత్యం, రమణకుమారి ఒడిస్సీ నాట్యాలను ప్రదర్శించారు. అనంతరం అతిథులుగా హాజరైన ఎన్ఎండిసి అధికారులు విజయభాస్కర్, ధర్మేంద్ర ఆచార్య, అంబడి, ఫాల్గుని కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థ కార్యదర్శి రమ్య శశిసుధీర్ తదితరులు పాల్గొన్నారు.

58.59 జీవోలో ఇండ్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలి

కంటోన్మెంట్,మే 11 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న నిరుపేదల స్థలాలపై క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం విడుదల చేసిన 58, 59 జీవో ప్రకారం తమ తమ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం 1వ వార్డులోని చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్ కాలనీ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రతాజ్, దిలీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

శామీర్‌పేట మే11,ప్రభాతవార్త : ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్‌లలో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణలలో తన నెట్‌వర్క్‌లో 2మిలియన్ల వినియోగదారులు ప్రత్యేకమైన 5జీ యూజర్ మార్గ్‌ను అదిగమించారని వెల్లడించింది.దేశంలో ఎయిర్‌టెల్ మొదటిసారిగా 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది.అల్ట్రాఫాస్ట ఎయిర్‌టెల్ 5జీ ప్లస్ సేవలు అందుబాటులోకి వచ్చిన మొదటి ఎనిమిది నగరాల్లో ఇప్పుడు ఎయిర్‌టెట్ 5జీ సేవలు ఆంధ్రప్రదేశ్,తెలంగాణల్లోని 150కిపైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది.

సిఎం కప్ 2023 ఆటల పోటీల్లో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి : ఎంపిపి

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త

శామీర్‌పేట మండల స్థాయిలో సిఎం కప్ 2023 ఆటల పోటీల్లో పాల్గొనే వారు తమ తమ గ్రామపంచాయతీల్లో ఈ నెల 12వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కోరారు. గురువారం ఆమె ఈ సందర్భంగ పేర్కొంటూ ఈ నెల 15వ తేదీ నుంచి 17వరకు హకీంపేట్‌లోని స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్‌లో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో 15ఏళ్ల నుంచి 36ఏళ్ల మధ్యలో ఉన్న వయస్సు వారు పాల్గొనవచ్చని ఆమె సూచించారు. అయితే 12వ తేదీ సాయంత్రం 5గంటలలోపు పేర్లు గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల వారు నమోదు చేసుకోవాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సూచించారు.

పదవతరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త : పదవతరగతి పరీక్షా ఫలితాల్లో శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులలో ప్రతిభను చాటి జిపిఏ సాధించిన విద్యార్థులను ఎంపిపి డి.ఎల్లు బాయిబాబు సన్మానించి అభినందించి స్వీట్స్ తినిపించారు. గురువారం శామీర్‌పేట మండల విద్యా అధికారి కార్యాలయం వద్ద ఆమెతో పాటు ఎంఇఒ వసంతకుమారి పదవతరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఏప్రిల్ 2023 పదవతరగతి పరీక్షా ఫలితాలలో పరీక్షలకు 318మంది హాజరు కాగ వీరిలో 265మంది విద్యార్థులు ఉత్తీర్ణులు (83.33శాతం) అయినట్లు ఎంఇఒ వసంతకుమారి తెలిపారు. ప్రథమ స్థానంలో వైష్ణవి లాల్‌గడిమలకేపేట్ జడ్పీ హైస్కూల్ 9.5, బి.సత్యమనోహర్ అలియాబాద్ జడ్పీ హైస్కూల్ 9.5, ద్వితీయ స్థానంలో సిందుజ, మానస లు తుర్కపల్లి జడ్పీహైస్కూల్ 9.2 పొ ప్పున, కె.భవిత పొన్నాల్ జడ్పీహైస్కూల్ 9.2 పొంది వారంత జిపిఏ సాధించినట్లు ఆమె తెలిపారు. ఆ జిపిఏ సాధించిన విద్యార్థులను ఎంపిపి ఎల్లుబాయి బాబు,ఎంఇఒ వసంతకుమారిలు అభినందించారు. అదే విధంగ ఆయా పాఠశాలల హెచ్‌ఎంలను, ఉపాధ్యాయులను కూడ వారు అభినందించారు.

పిడుగు పాటుకు బర్రెలు మృతి

జిల్లెడు చౌదరిగూడ, మే 11,(ప్రభాతవార్త): ఆకాల వర్షంలో పడిన పిడుగుపాటుకు రెండు బర్రెలు మృతి చెందాయి. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన బోయ శ్రీశైలం ఎప్పటాలాగే పోలం వద్ద గేదెలను ఎట్టివేసి ఇంటికి వచ్చారు. బుదవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో పిడుగు పడడంతో గెదెలు రెండు అక్కడిక్కడ క్కడే మృతి చెందాయి. గేదెలు ఇచ్చే పాలపైన జీవనం గడుపుతున్న శ్రీశైలం కుటుబం తీవ్ర ఆందోళకు గురైయారు. గేదెల విలువ దాదాపు 70వేలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

మృతి చెందిన గేదెల వద్ద రోదిస్తున్న శ్రీశైలం కుటుంబ సభ్యులు

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

-చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య పిలుపు

నాంచేరిలో కంటి వెలుగు పథకంను ప్రారంబించి ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తున్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, సర్పంచ్ సక్కుబాయి

చేవెళ్ళ మే 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు.గురువారం చేవెళ్ల మండలం నాంచేరి గ్రామంలో కంటి వెలుగు రెండవ విడుత కార్యక్రమాన్ని చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంబించారు.అనంతరం ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ముందు చూపుతో ప్రజలందరికి కంటి జబ్బులకు ఉచితంగా చికిత్సలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు కింది మొదటి విడతలో అనేక మంది పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలను అందజేశామన్నారు. ప్రజలు ఎవరూ కూడ కంటి జబ్బులతో బాదపడకుడదని, ఉచితంగా చికిత్సలు, మందులను అందజేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నాంచేరి గ్రామంలోని ప్రజలందరూ కంటి వెలుగు పథకంలో పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాంచేరి సర్పంచ్ సక్కుబాయి, మాజీ సర్పంచ్ అమరేందర్‌గౌడ్,సీనియర్‌నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆప్తాల్‌మోలాజిస్ట్ డాక్టర్ సంగీత, డాక్టర్ అబ్దుల్ అతిక్, డిఇఒ శివరాజ

బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బొడ్రాయి ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూర్ మే11,ప్రభాతవార్త :

మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

భూతగాదాలతో ఇరువర్గాల ఘర్షణ

చౌడపూర్ మే11,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో 2.2 ఎకరాల భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య పరస్పరం దాడులు చేసుకున్నారు.ఫిర్యాదుదారుడు గజ్జి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం...మల్కాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 99,2.2 ఎకరాల భూమి విషయంలో కోర్టులో కేసు ఉన్నప్పటికి,దాయాదుల వర్గం ట్రాక్టర్‌తో దున్నేటప్పుడు,అడ్డుకోవడంతో గజ్జి మల్లయ్య కుటుంబ సభ్యులపై దాయాదులు కర్రలు,కారంపొడితో దాడులు చేశారని సర్జికల్ బ్లేడ్లతో మల్లయ్య కుటుంబ సభ్యుడిపై దాడి చేయగా గొంతు ,పొట్టపై గాయాలయ్యాయని దాడి చేసిన వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండ ఉంటుంది

-మంత్రి మల్లారెడ్డి

మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులకు ఇన్యూరెన్స్ డబ్బులు రెండు లక్షలు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఫకీర్ టెక్కాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వాద్య కృష్ణ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి పార్టీ ఇన్యూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలను గురువారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా మృతుడి భార్య మంజులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రమేష్, సర్పంచులు కొంతం వెంకట్ రెడ్డి, ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు పవన్ నాయక్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ మోహన్‌రెడ్డి

కందనెల్లిలో బోరు వేయిస్తున్న సర్పంచ్

పెద్దేముల్, మే 11, ప్రభాతవార్త:

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ టీ.మోహన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి ఎస్‌సీ కాలనీలో తాగునీటి సమస్య ఉన్నందున గురువారం సర్పంచ్ మోహన్‌రెడ్డి బోరు వేయించారు. ఈ సందర్భంగా టీ.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రభుత్వ హయంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని, అందుకు సరిపడా నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఎన్నికలలలో ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పార్టీల కతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అందుకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామస్థులు సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, కందనెల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనంతయ్య, గ్రామస్థులు మున్నాబాయ్, రమేష్‌కుమార్, శ్రీనివాస్, మొగులప్ప, పెంటయ్య, యేసప్ప, బి.శ్రీనివాస్, అంజిలప్ప, నర్సమ్మ, అమృతమ్మ పాల్గొన్నారు.

జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో మహిళా సాధికారత కోసం జిల్లా కేంద్రం యందు కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగ నియమకానికి అర్హులైన స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వయోపరిమితి 25 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల ఎస్టి,ఎస్సీ,బిసి అభ్యర్థులకు 5 సంవత్సరాల సడలింపు ఉంటుందని అభ్యర్థుల అప్లికేషన్ ఫారాలను ఈ నెల 12 నుండి స్వీకరించబడతాయని ఆమె పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్‌తో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని సంబంధిత సర్టిఫికేట్ జత చేసి కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ ఎస్-9లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించవలేను దరఖాస్తులు సమర్పించడానికి చివరి రోజు ఈనెల 26 మరింత సమాచారం కోసం మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యాలయమును సంప్రదించాలని లేదా టెలిఫోన్ నెంబర్లను 9866168198,919849672296 సంప్రదించాలన్నారు.

బస్తీ దవాఖానాలతో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు : మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:

ప్రజలకు సత్వరమే కార్పొరేటు స్థాయి వైద్యసేవలు అందించేందుకు ప్రతి బస్తీలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్, పోచారం గ్రామాల్లో గురువారం మంత్రి మల్లారెడ్డిచే బస్తీ దవాఖానాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా వార్డుల్లో దాదాపు 20 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచారం, యంనంపేట్‌లలో బస్తీ దవాఖానాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు తక్షణమే వైద్యసేవలు అందించడానికి అందుబాటులో దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్‌వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, బద్దం మమత, సింగిరెడ్డి సాయిరెడ్డి, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అక్రం

పోచారంలో బస్తీ దవాఖానాను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

అలీ, ఏఈ. నరేశ్, మేనేజర్ నర్సింహులు, పిహెచ్‌సీ డాక్టర్ శోభాన, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు అబ్బవతి నర్సింహా, బోక్కా బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, బి. జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

షాబాద్, మే 11. ప్రభాతవార్త :

నేడు షాబాద్ మండలానికి వస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధు సూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాందార్ ఖాన్‌పేట్‌లో నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేడు షాబాద్ మండలానికి సీఎల్పీనేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వస్తుందని, శుక్రవారం ఉదయం 8గంటలకు మద్దూర్ నుంచి హైతాబాద్‌లో చందన్‌వెల్లి భూబాదితులతో మాట్లాడి అక్కడి నుండి మాచన్‌పల్లి, నాగర్‌కుంట, షాబాద్‌లో సాయంత్రం కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈయాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతా మని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పనులు చేయకుండానే ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రంగారెడ్డి, పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని సచివాలయంలో మంత్రులతో సమావేశం నిర్వహించి సీఎం కేసీఆర్‌కు తొమ్మిది న్నర సంవత్సరాలు అయిన గుర్తుకు రాలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల బడ్జెట్ చేశాడన్నారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారన్నారు. దళిత సీఎం, దళితులకు

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

మూడెకరాల భూ మి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీటూపీజీ హామీలను నెరవేర్చని సీఎంకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్, దళిత, గిరిజనులకు మూ డెకరాలు భూమి, ధరణి పోర్టల్ తొలగిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ హయంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.1200లకు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, పార్టీ నాయకులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెంటారెడ్డి, రవీందర్, రషీద్‌పటేల్, శేఖర్, గౌరీశ్వర్, అక్తర్, రాజు, ప్రశాంత్, జలీల్, యాదయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

విఐపిల భద్రతే పిఎస్ఓల ప్రథమ కర్తవ్యం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

విఐపిల భద్రతనే పిఎస్ఓల ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పేర్కొన్నారు.గురువారం వ్యక్తిగత భద్రత అధికారులు (పిఎస్ఓ / గన్‌మెన్)లతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పిఎస్ఓ అధికారులు క్రమశిక్షణతో నీట్ టర్న్ఔట్‌తో విధులు నిర్వహించాలని, విధులు నిర్వహించే విఐపి అధికారుల భద్రతనే తమ యొక్క ముఖ్యలక్ష్యమని ప్రతి ఒక్క పిఎస్ఓ అధికారులు చేయాల్సిన మరియు చేయకూడని పనుల గురించి కచ్చితంగా తెలుసుకొని ఉండాలని విఐపి రక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయరాదు విఐపి, బ్లడ్ గ్రూప్ మొదలగు వివరాలు తెలుసుకోవాలి ప్రతి నిత్యం విఐపి ప్రోగ్రామ్ గురించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలి పిఎస్ఓ,తన ఆయుధమును జాగ్రత్తగా ఉంచుకోవలేను.కొత్త వ్యక్తులు,అపరిచిత వ్యక్తులు,పరిసర ప్రాంతములలో తిరుగుతూ ఉంటే గమనించవలేను అవసరం ఉన్నచో పోలీస్ అధికారులకు తెలియ జేయాలి పిఎస్ఓలు ఎట్టి పరిస్థితిలోనూ విఐపిలను ఒంటరిగా వదిలి వెళ్లరాదు. పిఎస్ఓలు తమకు అప్పగించిన ఆయుధములు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొని,విఐపి/వివిఐపి వాహనాలపై కూడా నిఘా ఉంచుతూ ప్రతి ఉదయం విఐపి ,వివిఐపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి పిఎస్ఓ అధికారులు పోలీస్ గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని విధులలో నిర్లక్ష్యం చేసిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,డిఎస్పీ ,ఇన్స్ పెక్టర్ రామకృష్ణ,ఐటిడసిటి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ రత్నం,ఎస్ఐ శ్రీశైలం,పిఎస్ఓ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

లాల్‌గడిమలక్‌పేట్‌లో జరిగిన శ్రీఅభయాంజనేయస్వామి పునఃప్రతిష్ట పూజలు

-పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్, వివిధ పార్టీల నాయకులు

లాల్‌గడిమలక్‌పేట్‌లో శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు, భక్తులు

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ సమీపంలో శ్రీఅభయాంజనేయస్వామి పునఃప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలోని మందాటి మధుమోహన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి పునఃప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. మూడు రోజులు నుంచి ఈ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అంగరంగ వైభవంగ ప్రతిష్ట మహోత్స

శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట,ధ్వజస్థంభ ప్రతిష్టల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

వాలు ఘనంగ జరిగాయి. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు పూజలు జరిగి గురువారం సాయంత్రంతో ముగిశాయి. ఈ ప్రతిష్ట పూజా ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి నాయకులు,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నగర మాజీ మేయర్ బండ కార్తికేరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, గ్రామ ఎంపిటిసి ఇందిరరాజిరెడ్డి, గ్రామ సర్పంచు వనజశ్రీనివాస్‌రెడ్డి, పలువురు భక్తులు పాల్గొని శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించకున్నారు.

భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరులకు ఉచితంగా అందించాలి

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ గ్రంధాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ఉచితంగ అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరునికి ఉచితంగ అందించాలని డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల కన్వీనర్ వివేక్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలు బిసి,ఎస్సీ,ఎస్టీ భారత రాజ్యాంగం ధ్వారానే లబ్ధి పొందుతున్నారని ఈ విషయాన్ని తెలియజేయటం జరిగిందన్నారు. అయితే కానీ ఈ పాలకవర్గాలు 70సంవత్సరాల నుంచి భారత రాజ్యాంగం విలువలను ఏ ఒక్కరు కూడ సామాన్య ప్రజలకు తెలియజేయకుండ పరిపాలన చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్నే కనుమరుగు చేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగం వల్లనే పరిపాలనలోకి వస్తున్న సంగతి మర్చిపోయారని అన్నారు. సామాన్య ప్రజలకు ఇప్పటి వరకు తెలియజేయటం లేదని అన్నారు. దీని కోసం భారత రాజ్యాంగ గ్రంధాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరునికి ఉచితంగ అందజేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు వారు మండల కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. దీనిలో శామీర్‌పేట మండల ధర్మసమాజ్ పార్టీ నాయకులు వివేక్‌మహారాజ్‌తో పాటు మహేందర్, అరవింద్,జగదీశ్, నరేశ్, ప్రభు, కృష్ణ, కరుణాకర్, ప్రతాప్, శ్యామ్, రాకేశ్,వివిధకుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రంను అందజేసిన దృశ్యం

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అభినందనలు

-మండల బిఎస్పి కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్

మొయినాబాద్, మే 11, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి అధికారంలోకి రాగానే తెలంగాణ బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సిఎం, అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ రాష్ట్రంలోని బహుజనుల్లో గొప్ప ఉత్సహాన్ని ఉరకలువేస్తుందని, మొయినాబాద్ మండల బిఎస్పి కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్, అన్నారు, ఆదివారం సరుర్‌నగర్‌లో మైదానంలో జరిగిన తెలంగాణ భరోసా సభలో బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు, బైన్‌జి మాయవతి, రాష్ట్ర బహుజనులందరి ముందు సరుర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన భారి సభలో సిఎం అభ్యర్థిగా ప్రకటించడంతో తెలంగాణ బిఎస్పి నాయకుల్లో, కార్యాకర్తల్లో ఒక తెలియని ఉత్సహం ఉరకలు వేస్తుందిని తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం తెలంగాణ భరోస సభ విజయవంతం అయినందున ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించి, విజయోత్సవ సమ్మేళనం నిర్వహించారు, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి ప్రత్యేకంగా బోక్కే ఇచ్చి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఎస్పి పార్టీ సత్తా ఎంటో చూపుతామని, తెలంగాణ ప్రజలు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీని, ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే తెలంగాణ నిరుద్యోగ విద్యార్థులకు భరోసా అని అన్నారు.డా,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు, మండలంలోని ప్రతి గ్రామంలోని బహుజనులంతా వివిధ పార్టీల్లో ఎంత పనిచేసినా అవి ఆదిపత్య కూలాలకు చెందిన పార్టీలని వాటిలో ఎప్పటికి బహుజనులు బానిసలుగానే వారు చూస్తారని, బిఎస్పి పార్టీ బిసీల కోసం పుట్టిన పార్టీ అని, అన్ని బహుజన కూలాలను ఏకం చేసి, బహుజనులకు ఈ రాష్ట్రంలోని రాజకీయంలో భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు, ప్రతి పేద వర్గాల్లో గొప్ప, గొప్ప మేధావులను బిఎస్పి పార్టీ తయారు చేయ బోతుందని తెలిపారు, బిఎస్పి పార్టీలోకి బహుజనులంతా రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

క్రికెట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,మే11,ప్రభాతవార్తః

క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గోదుమకుంట గ్రామంలో గురువారం కీశే మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సత్తిరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన కుమారుడు ఎర్రోళ్ల పర్వత్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా మంత్రి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వల్ల గ్రామాల మధ్య మైత్రీ యువకుల మధ్య స్నేహసంబందాలు పెంపొందించడానికి దోహదపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక

బొంరాస్‌పేట్,మే 11ప్రభాతవార్త

బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎన్నిక శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పాండునాయక్ ఓ ప్రకటలో తెలిపారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10ః౩0 గంటలకు నిర్వహించనున్న మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎన్నికకు మండల పరిధిలోని ఎంపీటీసీలు,జడ్పీటీసీ హాజరుకావాలని ఆయన కోరారు.

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రమీలకు ఉత్కృష్ట్ సేవ పతకం రావడం సంతోషకరం

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రమీలను సన్మానిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీలకు అతి ఉత్కృష్ట్ సేవ పథకం రావడం సంతోషకరం అని జిల్లా ఎస్పి ఎన్.కోటి రెడ్డి అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ప్రమీలకు అతి ఉత్కృష్ట్ సేవ పథకం హోంమంత్రి మహమూద్ అలీ ఇటీవల సత్కరించడం జరిగింది. ఈ విషయమై గురువారం జిల్లా ఎస్పి ఎన్.కోటి రెడ్డి సీఐ ప్రమీల అభినంధనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఉమెన్ ఇన్స్పెక్టర్ ప్రమీల సేవలను గుర్తించి ఇట్టి పథకం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలోని మహిళా అధికారులందరు ప్రమీలను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. కష్టపడి పని చేసే అధికారులకు, సిబ్బందికి ఎల్లపుడూ గుర్తింపు లబిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో గత సంవత్సరంలో వికారాబాద్ జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో రావడం జరిగిందని పేర్కొన్నారు. ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో కూడా ఇన్స్పెక్టర్ ప్రమీల ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగిందని తెలిపారు.

ప్రజల, వ్యాపారస్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

వ్యాపారులతో మాట్లాడుతున్న సర్పంచ్ గూడూరు లక